ప్రజాశక్తి

శనివారం 18 మార్చి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా





అవనిగడ్డ ప్రాంతంలో మినుమును రక్షించుకునేందుకు పట్టాలు కప్పుతున్న రైతులు



అకాల వర్షం... పంటలకు తీవ్ర నష్టం...

ఆందోళనలో రైతులు

కోడూరు ప్రాంతంలో వర్షంనీరు చేరిన పొలంలో ఉన్న కోతకోసిన మినుము పంట



ప్రజాశక్తి - అవనిగడ్డ, కోడూరు : గత రాత్రి నుంచి ఉరుములు మెరుపులతో కురుస్తున్న అకాల వర్షాలతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఉపరితల ద్రోణి కారణంగా గురువారం అర్ధరాత్రి నుండి కృష్ణాజిల్లాలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. అవనిగడ్డ, కోడూరు మండలాల్లో అకాల వర్షాల కారణంగా రబీ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. ఖరీఫ్ సాగులో వరి చేతికొచ్చే సమయానికి వచ్చిన తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ నష్టం నుండి గట్టెక్కెందుకు రబీలో ఎక్కువగా మినుము సాగు చేశారు. ఇప్పుడు మినుము పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు కురవడంతో రైతులు నష్టపోయారు. కొంతమంది రైతులు ఇంకా పంటను పొలాల్లోనే ఉంచారు. దీంతో వారంతా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. దోస, బీర, టమాట వంటి పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. కోడూరు మండలంలో కొందరు రైతులు మందస్తుగా యంత్రాల సాయంతో మిర్చి నూర్పుళ్లు చేశారు. మరికొందరు కూలీల సాయంతో లాగి గుట్టలుగా ఉంచారు. శుక్రవారం ఉదయం భారీ వర్షం కురవడంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్‌లో పంట కోతల సమయానికి భారీ వర్షాలు కురిసి వరి వోదులు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోగా, రబీలో రెండో పంటగా వేసిన మినుములో కూడా కాయతీత సమయంలో వర్షం కురవడంతో ఈ పంటైనా చేతికి వస్తుందా అన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. గతంలో సబ్సిడీపై అందించిన టార్పాలిన్ పట్టాలను ఈసారి ప్రభుత్వం అందించకపోవడంతో రైతులు మినప గుట్టలపై కప్పుకునేందుకు పట్టాల కోసం దుకాణాల వద్దకు పరుగులు తీస్తున్నారు. అకాల వర్షాలతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్లాడుతున్నారు. రెండు మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలు రైతులను మరింత కుంగదీస్తున్నాయి.



విఎంసి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు; చిత్రంలో బాబూరావు, కాశీనాథ్

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే మున్సిపల్ కార్మికుల క్రమబద్ధీకరణపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఆయా విభాగాల కార్మికులతోపాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు. అనంతరం విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రజారోగ్య విభాగం ముఖ్య అధికారికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జంబో బడ్జెట్ పెట్టిన ప్రభుత్వం...మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపునకు (మిగతా 6లో)

అంబేద్కర్ విగ్రహ పనుల్లో వేగం : మంత్రి మేరుగ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పనుల్లో వేగం పెంచాలని అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఛైర్మన్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అధికారులను ఆదేశించారు. ఈ పనులపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున సమీక్షించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ ఢిల్లీలో ఇప్పటికే తయారైన విగ్రహం విడిభాగాలను రాష్ట్రానికి త్వరగా తెప్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్‌టిఆర్ జిల్లా సబ్ కలెక్టర్ అధితిసింగ్, ఎపిఐఐసి సిఇ నరసింహారావు, కెపిసి ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

వేధింపులే ఆత్మహత్యకు కారణమా ?



ఫణీంద్ర, సుధ, రాజేశ్వరి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్, భవానీపురం : అప్పుల వేధింపులు తాళలేక శుక్రవారం ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అప్పుల బాధతాళలేక, వేధింపులు భరించలేక తల్లీతోపాటు కుమారుడు, కోడలు తనువు చాలించారు. ఆర్థిక అవసరాలరీత్యా డబ్బులు తీసుకున్నా ఇంకా ఇవ్వాంటూ కొందరు చేసిన బెదిరింపులు, వేధింపులే కుటుంబం ఆహ్యాహత్యకు కారణమని మృతుడు ఫణీంద్ర రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా తెలుస్తోంది. గొల్లపూడి గ్రామ పంచాయితీ పరిధిలోని హిమగ్నా హోమ్స్ అపార్ట్‌మెంట్లో తల్లి కొత్తమాసు రాజేశ్వరి (58)తో కలిసి కుమారుడు కొత్తమాసు నాగఫణీంద్ర (35), ఆయన భార్య కొత్తమాసు వెంకట సాయి మోహన్ సుధ (29) నివాసం ఉంటున్నారు. ఫణీంద్ర దంపతులకు పిల్లలు లేరు. ఆయన గొల్లపూడిలోని శివాలయం సమీపంలోని 'మా డిజైనింగ్ వర్క్స్' పేరుతో నెట్ సెంటర్, ఆన్‌లైన్ సర్వీస్, జిరాక్స్ సెంటర్ నడుపుతున్నాడు. అలాగే రొటేషన్ పద్ధతిలో డబ్బులు బయట నుంచి తెచ్చి, వేరే వారికి వడ్డీకి ఇస్తూ ఉంటాడు. అయితే నాలుగు నెలలుగా ఆయనకు డబ్బులు రొటేషన్ కావడంలేదు. దీంతో తరచూ బాధపడుతుండే వాడు. ఈనేపథ్యంలో శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఒక కవరులో ఉన్న సూసైడ్ నోట్లో తమ మరణానికి భవానీపురం వాసవీ ప్లాజాలో నివాసం ఉంటున్న జూలురు మణికంఠ, స్రవంతి, జూలురు భారతి, జూలూరు సుబ్బారావు అని రాసి ఉంది. అవసరం కోసం ఫణీంద్ర వారి వద్ద డబ్బులు తీసుకుని తర్వాత తిరిగి ఇచ్చినా ఇంకా కట్టాలని కుటుంబ సభ్యులను ఒత్తిడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేసినట్లు, దీంతో మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఉంది.

78 కళా సంస్థల ఆధ్వర్యాన

19న ఉగాది సాంస్కృతిక సంబరాలు

ప్రజాశక్తి - విజయవాడ : ఉగాది సందర్భంగా జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో 78 కళాసంస్థల ఆధ్వర్యాన ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వేదిక ప్రతినిధులు వెల్లడించారు. విజయవాడలోని బాలోత్సవభవన్‌లో శుక్రవారం ఉగాది సాంస్కృతిక సంబరాల ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ ఉగాది రోజున ఉదయం 9 గంటలకు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె), బాలోత్సవభవన్, చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలలో సంబరాలు జరుగుతాయని తెలిపారు. జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు మాట్లాడుతూ ఉగాది సందర్భంగా రాష్ట్ర సంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంబరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాసంస్థల నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఉత్సవంలో కవిసమ్మేళనం, చిత్రకళా ప్రదర్శన, ప్రజాపాటకు శాస్త్రీయ నృత్య నీరాజనం, రాజ్యాంగ శ్రవణం, మ్యాజిక్, నచ్చింది ఆడు...వచ్చింది పాడు, సినిమాపాటల కచేరి, పుస్తకావిష్కరణ వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెజీషియన్ క్రాంతికార్ అపూర్వ ఇంద్రజాల ప్రదర్శన, వేమన పద్యాలకు వేసిన బొమ్మల చిత్రమాలిక ఆవిష్కరణ ఉంటాయని తెలిపారు. జిజ్ఞాన ఇంటర్ ఫేస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వై.భార్గవ్, రచయిత సుబ్బు ఆర్.వి, సినీ సంగీత దర్శకులు శ్రీ ప్రేమ్‌జీ, నృత్య విశారద శ్రీ పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు, సిద్ధార్థ లా కళాశాలప్రిన్సిపాల్ చెన్నుపాటి దివాకర్ బాబు, జైభీమ్ ఏక్సెస్ వ్యవస్థాపకులు జడ శ్రవణ్ కుమార్, విజయవాడ ఫిలిం సొసైటీ అధ్యక్షులు గోళ్ల నారాయణ రావు, హెచ్‌విఆర్‌ఎస్.ప్రసాద్, కవి, కథకులు కె.ఆనందాచారి, సంగీత విద్వాంసులు బూసురుపల్లి వెంకటేశ్వర్లు, సాహిత్య విశ్లేషకులు బాలాంత్రపు ప్రసున్న పాల్గొంటారని తెలిపారు. ఒకేసారి ఐదు వేదికలపై జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో 500 మందికిపైగా పాల్గొంటారని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఎ.సునీల్ కుమార్, కొప్పుల అశోక్, కొల్లూరి వెంకట్, పర్చూరి అజయ్, పి.ఐజాక్ న్యూటన్, పల్లికొండ శ్రీనివాసరావు, చంద్రిక, ఎ.గుప్తా, నిమ్మగడ్డ కోటేశ్వరరావు, జి.అశోక్‌కుమార్, బొర్రా నరేన్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది సంబరాల పోస్టరును ఆవిష్కరిస్తున్న కళా సంస్థల ప్రతినిధులు



ఎంవిఐపై దాడి చేసిన వారిని శిక్షించాలని

రవాణా శాఖ ఉద్యోగుల నిరసన



ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కాకినాడలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.చిన్నారావు, ఆయన డ్రైవర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రవాణా శాఖ అధికారుల సంఘాల ఆధ్వర్యాన మచిలీపట్నంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి పి.సీతాపతిరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాఎన్నడూ జరగని ఘటన కాకినాడలో చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. వాహనానికి కట్టాల్సిన శిస్తు బకాయిలు అడిగినందుకు రవాణా శాఖాధికారిపై విచక్షణా రహితంగా దాడి చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పి తదితర ముఖ్య అధికారులు ఉండే ప్రాంతంలోనే ఇలా జరిగితే భవిష్యత్తులో అధికారులు ఏవిధంగా విధులు నిర్వహిస్తారని అన్నారు. టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. రవాణా శాఖ అధికారులు నాయక్ సిద్ధిక్, సంజీవరావు, అసిస్టెంట్ రవాణా శాఖ అధికారులు సోనిప్రియ, ప్రణీత్ కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి-విజయవాడ : ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, పని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అధిక ధరల అరికట్టాలని కోరుతూ వచ్చే నెల 5వ తేదీన నిర్వహిస్తున్న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముఠా కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ముఠా కార్మికుల సమస్యల పరిష్కారానికై ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం గవర్నర్‌పేటలోని ఆలీబేగ్ స్ట్రీట్ వద్ద ముఠా కార్మికులతో గ్రూప్ మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ముఠా కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో మోడీ- బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువస్తూ కార్మికులకు పోరాడే హక్కు లేకుండా చేస్తున్నారని తెలిపారు. వివిధ దేశాలు రాష్ట్రాల నుండి వచ్చే సరుకులను లోడింగ్, అన్లోడింగ్ చేసే ముఖ్యమైన కార్మికులు ముఠా కార్మికులు పనులు చేసే సందర్భంలో ఎటువంటి ప్రమాదం జరిగినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి యజమానుల ద్వారా గాని ఎటువంటి నష్టపరిహారం ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ముఠా కార్మికులకు ప్రమాద జీవిత బీమా వర్తింప చేయాలని,ఇతర సమస్యల పరిష్కారం కోరుతు నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం. సీతారాములు,ఎం. బ్రహ్మయ్య సి.హెచ్ నరసింహులు, పెద్దిరాజు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం : సిఐటియు

ప్రజాశక్తి-మైలవరం : దేశంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని రంగాల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆ విధానాలను ఐక్యంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ అన్నారు. లిఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మైలవరంలో కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాస్తూ మతం పేరుతో ప్రజలను విడగొట్టి పాలిస్తున్నారన్నారు. అంబానీ,ఆదానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షురాలు ఎర్రంశెట్టి వీరమ్మ, పంచాయతీ వర్కర్ సీనియర్ నాయకులు అంబటి శివ,చంద్రావు, సంధ్య, మల్లేశ్వరి, భవాని, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి వీరులపాడు :** మండలంలో ఈర్లపాడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలో ఏప్రిల్ 5 జయప్రదం చేయాలని ఉపాధి హామీ కూలీలు విస్తతంగా ప్రచార నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చాటల్ రవి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిధులను దుర్వినియోగం పాల్పడుతుందని, తక్షణమే ఉపాధి హామీ కూలీలకు వేతనాలు పెంచాలని 600 వేతన ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగే ఢిల్లీలో జరిగే ప్రజాప్రదర్శనకు ఉపాధి హామీ కూలీలు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగలు జయప్రదం చేయాలని కోరారు.


మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ శ్రీనివాస్


మైలవరంలో...


వీరులపాడులో...



21న ఆశ వర్కర్ల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వత్సవాయి : ఆశ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని విజయవాడలో ఈనెల 21వ తేదీన నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి బి.రాము అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హర్షిథ్ వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీసవేతనం రూ.26,000 ఇవ్వాలని, వారిని పర్మినెంట్ చేయాలని,. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశా వర్కర్ల నియామకాల బాధ్యత శానిటేషన్ కమిటీలకు అప్పగించరాదని, ప్రభుత్వమే నియామకాలను చేపట్టాలని అన్నారు. అలాగే ఆశా వర్కర్స్కు అనారోగ్యం వస్తే లేక అత్యవసర సమయంలో పర్మిషన్ తో కూడిన సాధారణ సెలవులు, మెడికల్, మెటర్నిటీ లీవులు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు జి.నాగేశ్వరి సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం


సాయం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్లపాటి కృష్ణమూర్తి 6వ వర్ధం తిని పురస్కరించుకొని పట్టణంలోని కర్లపాటి చారిట బుల్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం కర్లపాటి కష్ణమూర్తి కుమారుడు వెంకట శ్రీని వాసరావు కర్లపాటి ట్రస్ట్ ద్వారా ఇద్దరు విద్యార్థులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పలువురు పేదలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రీదేవి, రాజారావు, భారతి, సుప్రజ, ట్రస్ట్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

కాన్షీరాం జయంతి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామలో కాన్షిరాం జయంతి వేడుకలు శుక్రవారం బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బహుజన సేవా సమితి జిల్లా అధ్యక్షులు ప్రత్తిపాటి సూర్యం అధ్యక్షతన పలువురు వైద్యులను సన్మానం చేశారు. తొలుత కాన్షిరాంగారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా బీస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు, స్నేహా క్లబ్ జిల్లా గవర్నర్ కె. జడ్. ఎస్ కుమార్, రిటైర్డ్ డిప్యూటీ రిజిస్ట్రార్ కోట దేవదాస్ పాల్గొని డా. పసుమర్తి వాసుబాబు, డా. కరిసే అభిషిక్త్ , డా.ప్రత్తిపాటి శుభాకర్, డా. ప్రదీప్ చంద్ర లను దుశ్శాలువలతో సన్మానించారు. కార్యక్రమం లో కోట రవీంద్ర నాద్, యరగొర్ల రామారావు,దాసరి కష్ణ పాల్గొన్నారు.





బంగారు కాసులహారం బహూకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ కొత్తూరు, తాడేపల్లికి చెందిన భీమవరపు సామిరెడ్డి, కుటుంబ సభ్యులు శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 52 గ్రాములు బరువు గల బంగారు లక్ష్మీ కాసుల హారం అలాగే జె.వి.డి.వి ప్రసాద్ రెడ్డి, తాడేపల్లి వారు 25 గ్రాములు బరువు గల బంగారు కాసుల నెక్లెస్‌ను శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు పాల్గొన్నారు.

అంకెల గారడీ బడ్జెట్తో ప్రయోజనం శూన్యం : టిడిపి


ప్రజాశక్తి - వన్‌టౌన్ : అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక 2023-2024 ఆర్థిక సంవత్సరం అంకెల గారడిగా వుందని ,దీని వల్ల ప్రయోజనం శూన్యమని తెలుగుదేశం నాయకులు ఎంఎస్ బేగ్ ఘాటుగా విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2023 -2024 సంవత్సరం కేటాయింపు చేయాలంటే ప్రజలపై పన్నుల బాదాలని, భారీగా అప్పులు, ప్రభుత్వ ఆస్తులు అమ్మాల్సి వస్తుందని బేగ్ తీవ్రంగా విమర్శించారు. పన్ను ఆదాయం లక్ష కోట్లని అంచనా వేసారని, ఎక్కడినుండి పన్నులు వసూలు చేస్తారని, జనం ముక్కు పిండి అనేగా అని ఆయన ప్రశ్నించారు. గత ఏడాది ప్రతి రూపాయిలో 11.4 పైసలుగా ఉన్న వడ్డీ చెల్లింపు ఈసారి 11.8 పైసలకు పెరిగిందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గానికి వస్తే మంత్రిగా చేసి ఎమ్మెల్యేగా ఉన్న వెలంపల్లి శ్రీనివాస్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి నిధులు తీసుకురాలేకపోయిన చేతకాని శాసనసభ్యుడిగా నిలిచిపోతారన్నారు.

31 వరకు ఖాళీ స్థలాలు, ఇంటి పన్నుపై వడ్డీ మినహాయింపు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఇంటి , ఖాళీ స్థలాల పన్నులకు వడ్డీ మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని నందిగామ నగర పంచాయతీ కమిషనర్ ఎస్ జయరాం పేర్కొన్నారు. ఈనెల 31 వ తేది వరకు ఎటువంటి వడ్డీ లేకుండా అసలు ఇంటి, స్థలాలు పన్ను వరకే చెల్లించే అవకాశం ప్రభుత్వం కల్పించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని నందిగామ పట్టణ పరిధిలోని ఇంటి, ఖాళీ స్థలాల పన్నులు చెల్లింపుదారులు వినియోగించుకోవాలని కోరారు. ఏప్రిల్ 1 తరువాత మళ్ళీ వడ్డీ రాయితీ ఉండదని , కేవలం మార్చి నెల ఆఖరి వరకే ఈ అవకాశం ఇంటి ఖాళీ స్థలాల దారులు ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు. ఈనెల 31 వరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.(పభుత్వ సెలవుల సమయంలో కూడా పన్ను చెల్లింపు కౌంటర్ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.

20న అంగన్వాడీల ధర్నా విజయవంతానికి పిలుపు


జగ్గయ్యపేటలో...


అజిత్‌సింగ్‌నగరలో...

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20 న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం చిల్లకల్లు ఐసిడిఎస్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు వత్సవాయి మండల కార్యదర్శి బి రాము మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పేస్ రికగ్నైజేషన్ సిస్టం పెట్టాలని యోచనను విరమించుకోవాలని, పర్యవేక్షణ పేరుతో వేదింపులు ఆపాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలని, వంటగ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, 2017 నుండి పెండింగ్ లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గాడ్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని, హెల్పర్ల ప్రమోషన్ కు వయోగపరిమితి 50 సంవత్సరాలు పెంచాలని కోరారు. అలాగే 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అదనంగా హెల్పర్ లను నియమించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ఆయిల్, కందిపప్పు క్వాంటిటీ పెంచాలని, అంగన్వాడీలకు జాబ్ క్యాలెండర్ నిర్ణయించాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు సౌకర్యం కల్పించాలని, సర్వీస్ లో చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్స్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కే అన్నమ్మ, టి మధు కుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ :** అంగన్వా డీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని ఫేస్ రికగ్నిషన్ యాప్ ను రద్దు చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి గజలక్ష్మి, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే దుర్గారావు, ఎం వి సుధాకర్, డిమాండ్ చేశారు. స్థానిక సింగ్‌నగర్ ఎంబీ భవన్ వద్ద శుక్రవారం ధర్నా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి పథకానికి తగినన్ని నిధులు కేటాయించలేదని చెప్పారు. దీనివలన పోషకాహార లోపంతో మరణించే వారి సంఖ్య పెరుగుతోందని, అందుకే ఆకలి మరణాల సూచి లో భారత దేశం 107వ స్థానానికి, దిగజారిందని వివరించారు. వైయస్సార్ పోషణ మెనూ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచాలని, వంటగ్యాస్ని ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. సెక్టార్ల నాయకులు ప్రమీల జ్యోతి రమాదేవి పాల్గొన్నారు.

నాలుగు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో 4 తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. బొల్లెద్దు భక్తి బాబు తల్లి బొల్లెద్దు రత్నం సొంత స్థలంలో సెయింట్ మేరీస్ ఏఏఎం ఉన్నత పాఠశాల ఉంది. అయితే జీవో నెంబర్ 29 మార్చి 2019 తో ప్రభుత్వం పాఠశాల నిలుపుదల చేసింది. దీంతో పాఠశాల సర్వే నెంబర్ 274-3 లో గల స్థలాన్ని భూవినియోగముకు మార్చలని స్థలం యజమాని కోరారు. భూవినియోగంగా మార్చే ప్రతిపాదనలు వైస్ చైర్మన్ మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ప్రిన్సిపల్ సెక్రెటరీ పురపాలక, పట్టణాభివద్ధిశాఖకు పంపేందుకు కౌన్సిల్లో తీర్మానం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించే గవర్నమెంట్ మెడికల్ కాలేజీకి నీటి సరఫరా కోసం ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అర్జీని, కౌన్సిల్ నిర్ణయించి నీటి సరఫరా చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లకు 33 శాతం అద్దె పెంచాలని, షాపుల లీజు అగ్రిమెంట్ నిమిత్తం షాపు యజమాని కుటుంబ సభ్యుల్లో ఒకరి పేరుతో లీజు అగ్రిమెంట్ చేయుటకు కౌన్సిల్ ఆమోదించింది. కొత్తగా ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డు నిమిత్తం, పైపు కల్వర్టు అప్రోచ్ రోడ్డును ఏర్పాటు చేయుటకు వ్యయం 24.96 లక్షలు ఆమోదించుటకు తీర్మానం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో నిర్ణయాలన్నీ ప్రజాభిప్రాయం మేరకు లేవని, ఏకపక్షం నిర్ణయాలకి వ్యతిరేకంగా టిడిపి కార్పొరేటర్లు సమతా కీర్తి, చిత్త జల్లు రాము, అనిత, సుధాకర్, ఆనంద్ తమ నిరసన తెలుపుతూ కౌన్సిల్ సమావేశంలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆందోళన చేశారు. కాగా పోలీసులు ఆందోళన విరమింపజేశారు. సమావేశంలో మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోలీసులతో గెంటించి వేయడం, నిలువరించడం అన్యాయమని టిడిపి కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించి కౌన్సిల్ సమావేశాలు ముగించి మమ అనిపించారని అసహనం వ్యక్తం చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయ బయట తమ నిరసన తెలిపారు. ఈ కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ మేయర్లు తంటిపూడి కవిత, లంకా సూరిబాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కమిషనర్ చంద్రయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





వినతిపత్రం అందిస్తున్న రైతులు

ధాన్యానికి తక్షణమే నగదు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-మోపిదేవి : ఆఫ్ లైనులో కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం తక్షణమే ఆన్లైన్ చేసి సొమ్ము చెల్లించాలని మోపిదేవి మండలం కే.కొత్తపాలెం రైతులు డిమాండ్ చేశారు. మోపిదేవి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. రైతులు మత్తి నాగమల్లేశ్వరరావు, దుట్టా రవీంద్రనాధ్ ఠాగూర్, చందన అనీల్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం సిబ్బంది సూచనలతో తాము మిల్లులకు తోలిన ధాన్యం తక్షణమే ఆన్లైన్ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కల్లాల్లో ధాన్యమే ఆన్లైన్ చేస్తే తమ పరిస్థితి ఏంటన్నారు. మళ్ళీ టార్గెట్స్ పూర్తయిపోతే తమ ధాన్యం నష్టపోవాలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆన్లైన్ చేయకపోతే తాము బస్తాకు రూ.నాలుగు వందలు నష్టపోవాల్సి వస్తుందన్నారు.

జాన్‌రాజుకు ఇంటర్నేషనల్ గ్లోరి అవార్డు

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జానన్న చార్టిబుల్ ట్రస్టు చైర్మన్ జాడ జాన్‌రాజుకు అంతర్జాతీయ గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ సంస్థ ఇంటర్నేషనల్ చైర్మన్ కె.చక్రవర్తి గ్లోరి 2023 అవార్డును ఈ నెల 13వ తేదిన అందజేసినట్లు ట్రాస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జాన్‌రాజు చేస్తున్న సేవాలకు గుర్తుంపుకు అవార్డు రావడం అభినందనీయమన్నారు.

గుడివాడలో టిడిపి విజయోత్సవాలు

ప్రజాశక్తి-గుడివాడ : గాలిలో వచ్చిన పార్టీ వైకాపా గాలిలోనే కొట్టుకుపోయే రోజులు దగ్గరపడ్డాయని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్లో భీమిలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలలో విజయం సాధించే దశలో ఉండడంలో రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో టిడిపి విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ వైసీపి అంతానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాంది పడిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ,రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, నాయకులు అసిలేటి నిర్మల, కంచర్ల సుధాకార్, రామదేణు వేణుబాబు,

విజయోత్సవాలను అడ్డుకున్న సిఐ గోవిందరాజులు

గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సవాలు జరుపుకుంటున్న, టిడిపి నేతలను 1టౌన్ సిఐ గోవిందరాజులు అనుమతులు లేకుండా రోడ్లమీద సంబరాలు ఏంటని అడ్డుకున్నారు. దీంతో టిడిపి శ్రేణులు, సిఐ మధ్య కొంత సేపు వివాదం చోటుచేసుకుంది. పది నిమిషాల్లో వెళ్ళిపోతామని టిడిపి నేతలు చెబుతున్న టపాసులు కాల్చడానికి వీల్లేదు అంటూ సిఐ గోవిందరాజులు చెప్పడంతో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐ ఇటీవల వైసీపీ నాయకులు పట్టణంలో ప్రదాన రాహదారిలలోనే టపాసులు పేల్చుతుంటే సిఐ దగ్గర ఉండి మరీ ర్యాలీకి కాపాలాగా ఉండి నేడు టిడిపి నాయకులు చిన్న టపాసులు వెస్తుంటే అడ్డుకోవండ దారుణమన్నారు.



సిఐ, మాజీ ఎంఎల్ఏ రావి వెంకటేశ్వరావు మధ్య వాగ్వాదాం

వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో...

రాక్షస పాలనకు అంతమే తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ ల విజయమని టిడీపి నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ళు శుక్రవారం సాయంత్రం పండగ చేసుకున్నారు. తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, తూర్పు కృష్ణా డెల్టా మాజీ చైర్మన్ గుత్తా శివరామకష్ణ, మహిళా నాయకురాలు తులసి రాణి, రుద్రపాక సర్పంచ్ రాజు, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకష్ణ. మైనారిటీ నాయకులు షేక్ ఇబ్రహిం, సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు అడుసుమిల్లి లక్ష్మణరావు, మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కంచనపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, బొంబాయి, శీను, జోన్స్ దయానంద్,మోజేష్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డు సభ్యురాలికి సాయం

ప్రజాశక్తి-మోపిదేవి : వార్డు సభ్యురాలికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సహాయం అందించారు. మోపిదేవి మండల పరిధిలోని నాగాయతిప్ప గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యురాలు పెనుమచ్చ వెంకటరమణ భర్త కొండలు మరణించారు. ఆర్థికంగా పేద కుటుంబం కావడంతో వెంకటరమణ కుటుంబానికి సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి) ఆధ్వర్యంలో పార్టీ నేతలు సమకూర్చిన రూ. పదివేల నగదును శుక్రవారం అందించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి మోర్ల శ్రీనివాసరావు, మండల పార్టీ బీసీ సెల్ కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరరావు, పాలకేంద్రం అధ్యక్షులు పుప్పాల సతీష్ బాబు, గ్రామ ప్రముఖులు కోసూరు ప్రభు కుమార్, వార్డు సభ్యులు గరికిపాటి వెంకటేశ్వరరావు, గరికపాటి రవీంద్ర పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో ఇసుక అనుమతులు, బిల్లులు లేకుండా అక్రమ రవాణా అరికట్టుటకు విజిలెన్స్ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి శాండ్ కమిటి సమీక్షా సమావేశం శుక్రవారం కలెక్టరు బంగ్లా లో కలక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా, ఇసుక పేరుతో బుసక తరలింపు, లంక భూముల్లో తవ్వకాలు జరుపుతున్నారని వంటి సమస్యలతో స్పందనలో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటిని అరికట్టుటకు విజిలెన్స్, రెవిన్యూ, మైన్స్ సంబంధిత శాఖల అధికారులతో టీములు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు. అనుమతి లేకుండా, బిల్లులు లేకుండా అక్రమ తరలింపు ఇసుక రవాణా అరికట్టాలని అన్నారు. ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతా భవనాలు నిర్మాణంలో సచివాలయాలు, ఆర్ బీకే, హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాలకు, వాడు- నేడు క్రింద పాఠశాలలు, ఆసుపత్రుల అభివద్ధి పనులకు, గహనిర్మాణానికి ఇసుక సరఫరాకు ప్రథమ ప్రాధాన్యత నివ్వాలన్నారు. జిల్లాలో 27 రీచ్ లు గుర్తించగా వీటిల్లో 4 రీచ్లకు కోర్టు కేసులు ఉన్నాయని, మిగతా 23 రీచ్ లకు కమిటీ ఆమోదం కోసం ప్రతిపాదించారు. రీచ్ల వారీగా సమీక్షించాలని కలెక్టరు జెసికి నూతన ఇసుక పాలసీ అమలుకు సూచించారు. అదే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతివారం సమీక్షించాలని జెసిని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 4 ఇసుక రీచ్ లు పని చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి పి. జాషువా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, గనులశాఖ డిడి సుబ్రమణ్యేశ్వరరావు, ఎడిలు రవికుమార్, బి. రామచంద్ర, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్.ఈ సత్యన్నారాయణ రాజు , ఎస్.ఈబీ ఇన్స్పెక్టర్ ఎం. రామకష్ణదాస్, రవాణాశాఖ, ఇరిగేషన్, భూగర్భజల వనరులశాఖ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా, పక్కన ఎస్‌పి, జేసి

వీరవల్లి ఎస్ఐగా చిరంజీవి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : బాపులపాడు మండలం వీరవల్లి పోలీసుస్టేషన్ ఎస్ఐగా చిరంజీవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధరణ బదిలీల నేపధ్యంలో నందివాడ నుంచి వీరవల్లి పోలీసుస్టేషన్‌పై వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన సుబ్రహ్మణ్యం హనుమాన్ జంక్షన్ ఎస్ఐ - 2 గా బదిలీ అయ్యారు.



ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ తనిఖీ

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షల సందర్భంగా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజయవాడలోని కష్ణలంక కాలేజీ గ్రంథాలయ పాలకునితో పాటు రెవెన్యూ అధికారి తో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ బందం తనిఖీలు నిర్వహించింది. అదేవిధంగా అవనిగడ్డ, మచిలీపట్నం లకు చెందిన ఇద్దరు కాలేజీ అధ్యాపకులతో కూడిన సిట్టింగ్ స్క్వాడ్ బందం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకుకాలేజీలో నిఘా వేసి విద్యార్థులు పరీక్షలు రాసే గదులను పర్యవేక్షించారు. ఈ కాలేజీలో పరీక్షలకు సీఎస్‌గా కే కిరణ్ కుమార్, డివోగా ఎల్ హిరణ్మయి వ్యవహరించారు.

ఆసియన్ ఖో ఖో ఛాంపియన్‌షిప్ చీఫ్ రిఫరీగా మడక ప్రసాద్

ప్రజాశక్తి-గుడివాడ : ఇప్పటి వరకు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ ఖో-ఖో చాంపియన్‌షిప్ పోటీలకు చీఫ్ రిఫరీగా వ్యవహరించిన ఎస్‌పిఎస్ పాఠశాల వ్యాయమఉపాధ్యాయుడు మడక ప్రసాద్ మళ్ళి రిఫరిగా ఎన్నిక్వడం అభినందనీయమని కృష్ణాజిల్లా ఖో-ఖో అసోసియేషన్ ప్రసిడెంట్, చైర్మన్‌లు టిఎస్ఆర్‌కె ప్రసాద్, యలవర్తి శ్రీనివాసరావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20వ తేది నుండి 23 వరకు అస్సాంలోని గౌహతిలో జరగబోయే ఆసియన్ ఖో-ఖో చాంపియన్‌షిప్ పోటీలకు చీఫ్ రిఫరీగా మడక ప్రసాద్‌ను ఎంపిక చేస్తు ఖో-ఖో జనరల్ సెక్రటరీ ఎంఎస్ త్యాగి తెలియజేశారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులు మడక ప్రసాద్‌ను అభినందిచారు.



తపస్సుకాల ప్రార్థనలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : ఉంగు టూరు మండలం పెద్ద ఆవుటపల్లి జోసెఫ్ తంబి ఆలయంలో శుక్రవారం తపస్సు కాల ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. చుట్టు ప్రక్కల గ్రామాల క్రైస్తవ జనానిక ఆధ్యాత్మిక పునరుద్ధరణకై ఏర్పాటు చేసిన తపస్సు కాల కూటములు, రెవ. ఫాదర్ సిరిల్ ఆధ్వర్యములో ఘనముగా ప్రారంభమయ్యాయి. బ్రదర్ జోసఫ్ తంబి గారి పుణ్య క్షేత్ర రెక్టర్ రెవ ఫాదర్ సుధాకర్ లారెన్స్, ఫాదర్ సిరిల్ వారి బందాన్ని అలాగే కూటాలలో పాల్గొన వచ్చిన విశ్వాసులను సాదరంగా ఆహ్వానించారు. **ప్రజాశక్తి-గుడివాడ :** పెద్దఎరికిపాడు ఆర్‌సియం చర్చి అధ్వర్యంలో శుక్రవారం క్రీస్తు శిలువ మార్గ యాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌంట్ కర్మిల్‌మాత దేవలయం (ఆర్‌సిఎం) విచారణ గురువు ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహాయగురువు ఫాదర్ రవికాంత్‌లు ప్రత్యేక ప్రార్ధనలతో, యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుప్రభు అనాడు ప్రజల కోసం ఏవిధంగా శిలువను మోసుకుంటు వెళ్ళారు అదే విధంగా దీక్ష తీసుకున్న సభ్యులు శిలువ మార్గాలను గుడ్‌ఫ్రైడే వరకు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్సు, ఉపదేశకులు సబ్బాష్టీయన్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



గుడివాడలో...

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తిరువూరులో ప్రారంభించనున్న విద్యా దీవెన కార్యక్రమ పనులను జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జెసి శ్రీవాస్ నూపూర్ శుక్రవారం పరిశీలించారు.



అయ్యప్పస్వామి దేవాలయం పక్కన ఏర్పాటు చేస్తున్న బహిరంగ వేదిక వద్ద ప్రజలు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. వర్షం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా రెయిన్ పట్టాల షామియాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం బురద కాకుండా క్వారీ డస్ట్ పోయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రసన్నలక్ష్మి, ఎంపిడిఓ ఎం.నాగేశ్వరరావు, తహశీల్దార్లు సురేష్ బాబు, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు చేయూత

ప్రజాశక్తి-కంచికచర్ల: ప్యూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాగ విద్యార్థులకు చేయూత అందించేందుకు ముందుకు రావటం అభినందనీయమని ఎంఈఓ యల్ చిట్టిబాబు అన్నారు. స్థానిక భవిత సెంటర్‌లో శుక్రవారం ప్యూర్ స్వచ్ఛంద సంస్థ 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగ పిల్లలతో కలిసి ఆయన కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో వికలాంగ విద్యార్థుల్లో అవసరమైన వారికి ట్రై సైకిళ్ళు, వీల్‌ఛైర్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ సిబ్బంది కనకరావు, కనకరాజు, చంద్రావతి, స్పందన, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఎక్కబోతూ కార్మికురాలికి గాయాలు

ప్రజాశక్తి-విజయవాడ: రాణిగారితోట 18వ డివిజన్‌లో ఆప్కాస్ కార్మికురాలిగా పని చేస్తున్న రేమ పని అయిన తరువాత ఇంటికి బయలుదేరారు. వారధిపై (తాడేపల్లి వైపు) ట్రాక్ ఆటో ఎక్కుతున్న సమయంలో అదుపు తప్పి ఆమె పడిపోయింది. దీంతో ఆమె కాలు దిగువన ఫ్యాక్చర్ అయింది. తోటి కార్మికులు వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారధిపై స్వీపింగ్ పని చేయాలంటేనే కార్మికులు హడలెత్తిపోతున్నారు. విజయవాడ నుంచి గుంటూరు వైపు వెళ్లే మార్గంలో ఉన్న పుట్‌పాత్ మీద ఉండి రహదారి ఊడవటం వీలు గాక కార్మికులు రహదారిపై ఉండి ఊడవాల్సి వస్తుండటంతో స్పీడ్‌గా వెళ్లే వాహనాలు అదుపు తప్పి కార్మికులను ఢీకొడ్తున్న పరిస్థితి తరుచూ చోటుచేసుకుంటున్నాయి. కార్మికులకు బదులు స్వీపింగ్ మిషన్ ద్వారా ఈ పని చేయించే అవకాశం ఉన్నప్పటికీ, ఆ దిశగా అధికారులు ఎందుకు ఆలోచించరని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర బడ్జెట్‌లో కాపు సంక్షేమం కోసం 4,887 కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతగా కాపు కార్పొరేషన్ కార్యాలయంలో కాపుకార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు నేతృత్వంలో



సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇదే సందర్భంగా జనసేన పార్టీ నుంచి కాపు సంక్షేమ సేన వైస్ చైర్మన్ శ్రీకాంత్ నేతృత్వంలో 100 మంది వైసిపిలోకి చేరినట్లు చైర్మన్ అడపాశేషు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శేషు మాట్లాడుతూ కాపుల సంక్షేమం కోసం సిఎం వైఎస్‌జ గన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిచ్చి బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని అన్నారు. వైసిపిని అనే స్థాయి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు లేదని, కాపులను ద్రోహం చేస్తుంది జనసేన పార్టీ అని అన్నారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం మీరాసాహెబ్ వీధిలో నివాసముంటున్న ఇర్ఫాన్ బాషా క్యాటరింగ్ పనులు చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో రాజమండ్రికి చెందిన రాము (40)ను క్యాటరింగ్ పనికి బాషా తీసుకెళ్తుంటాడు. ఈ నెల 15వ తేదీ రాము పున్నమిఘాట్ వద్ద పార్కింగ్ చేసివున్న యాక్సిస్ ముందు పెట్టి వున్న ఒక సెల్‌ఫోన్‌ను తీసుకువెళ్లిపోయాడు. సెల్‌ఫోన్ పోయిన వ్యక్తి రాముని అడగ్గా సెల్‌పోన్ వెయ్యి రూపాయలకు అమ్మేసినట్లు తెలిపాడు. పున్నమి ఘాట్ వద్ద ఓ ఇంటిలో ఉంటున్న రాము మనస్థాపానికి గురై శుక్రవారం తెల్లవారుజాము నాలుగు గంటల సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాషా ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

తడిసిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : సిపిఎం



తడిసిన మిరపను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట రూరల్: అకాల వర్షాల వల్ల తడిసిన మొక్కజొన్న, మిర్చి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు డిమాండ్ చేశారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట, రావికంపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని కల్లాలలో రైతులు ఆరబోసిన మిర్చి, మొక్కజొన్న పంటలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిర్చి పంటకు ఒక ఎకరానికి 1.25 లక్షల రూపాయలు, మొక్కజొన్న పంటకు 35 వేల రూపాయలు వరకు రైతులు పెట్టుబడి పెట్టారని తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా టార్పలిన్ పట్టాలను అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జగ్గయ్యపేట తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ గౌస్ మియా, కోట కృష్ణ, ఎస్.రామనాథం, జె.వెంకటరావు, మీరాసాహెబ్, రామచంద్రుని పేట గ్రామ సర్పంచ్ మద్దుల రామకృష్ణ, రైతులు యర్రంశెట్టి శ్రీనివాసరావు, సుక్క ప్రసాద్, సుక్క శ్రీనివాసరావు, ఆరెగడ్డ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి రిజర్వాయర్ ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందచేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం స్థానిక 52వ డివిజన్ మల్లికార్జునపేట ఉప్పరవాగు కొండపైన కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మంచినీటి రిజర్వాయర్‌ను స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి)తో కలిసి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో రెండో రిజర్వాయర్‌ను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఇంకో రెండు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడంకోసం కషి చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, పార్కులు అన్ని అభివద్ధి పరుస్తున్నామన్నారు. పశ్చిమలో శాశ్విత రోడ్లు వేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్



గతంలో రోడ్లు కూడా వెయ్యలేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగరపాలకసంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుంద్కర్ , 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, వైసీపీ పార్టీ 52వ డివిజన్ ఇంచార్జ్ తంగెళ్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై వడ్డీ మినహాయింపు

ప్రజాశక్తి-విజయవాడ: ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్నుల బకాయి మొత్తాన్ని ఈ నెలాఖరునాటికి పూర్తి స్థాయిలో చెల్లించిన వారికి వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... పన్ను చెల్లించేవారు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు మూడు సర్కిల్స్ పరిధిలో ఉన్న ప్రత్యేక కాష్ కౌంటర్లలో చెల్లించాలని సూచించారు.

రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండలంలోని అనిగండ్లపాడు గ్రామం నుంచి శివపురం, గుమ్మడిదురు గ్రామాల మధ్య వున్న రహదారులకు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సహకారంతో రూ.44 లక్షల వ్యయంతో నిర్మించనున్న రహదారులకు శుక్రవారం సర్పంచ్ జ్యోతిబ్రహ్మం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గంగూరి ప్రసాద్, సయ్యద్ జాన్మియా, వూట్ల లక్ష్మయ్య, పిడికిటి అప్పారావు, కొత్తపల్లి పెంటయ్య, ఉన్నం శ్రీనివాసరావు, దోసపాటి దానయ్య, పొన్నం రామకోటేశ్వరావు, దండా వెంకీటేశ్వరావు, పసుపులేటి రాధ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంలో టెక్నీషియన్ మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల: ఏపీ ఫైబర్ తీగను సరి చేస్తూ విద్యుత్ ఘాతానికి గురై ఒక వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని బత్తెనపాడు గ్రామ శివారులో జరిగింది. స్థానిక మోడల్ కాలనీకి చెందిన అజేష్ (30) స్థానిక ఏపీ ఫైబర్ నెట్వర్క్ కార్యాలయంలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం బత్తెనపాడు గ్రామంలో ఏపీ ఫైబర్ ప్రసారాలు ఆగిపోవడంతో శుక్రవారం మార్గ మధ్యలో సాంకేతిక లోపం గుర్తించిన అజేష్ విద్యుత్ స్తంభం పైభాగంలో కట్టిన ఏపీ ఫైబర్ తీగను సరి చేస్తున్న క్రమంలో విద్యుత్



ఘాతానికి గురయ్యాడు. గురువారం రాత్రి పడిన వర్షం కారణంగా స్తంభం తడిచిన స్తంభం పైకి ఎక్కిన అజేష్ విద్యుత్ ఘాతానికి గురై అక్కడనుండి క్రింద పడిపోయాడు. వెంటనే తోటి సిబ్బంది నందిగామ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు అజేష్ ను పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని సూచించడంతో విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ అజేష్ మృతిచెందాడు. అజేష్‌కు భార్య, ఏడాది వయసు ఉన్న పాప ఉన్నారు. సంఘటనపై కంచికచర్ల విద్యుత్ శాఖ ఏఈని వివరణ కోరగా ఏపీ ఫైబర్ సంబంధించినటువంటి టెక్నీషియన్స్ అందరూ 11 కెవి స్తంభాలపై కేబుల్ సంబంధించిన వైర్లను అతి దగ్గరగా కడుతూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ఫైబర్ నెట్ టెక్నీషియన్స్ అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

'పది'లో అధిక మార్కులు సాధించాలి : ఎస్ఎఫ్ఐ



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ మోడల్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమం కొండపల్లిలోని వివిధ పాఠశాలలో నిర్వహించారు. స్థానిక కొండపల్లి క్రాంతి హైస్కూల్ జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకొని ముందుకు వెళ్లాలని విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నిర్వహించిన ప్రజ్ఞా వికాసం పరీక్షలో విజేతగా నిలిచిన విద్యార్థులు రానున్న రోజుల్లో చదువులో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రాంతి స్కూల్ కరస్పాండెంట్ మురళీమోహన్, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ హెచ్ఎం లీలప్రసన్న, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.గోపినాయక్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె.బాషా తదితరులు పాల్గొన్నారు.



సిపిఎం కార్యాలయంపై దాడులు హేయం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని సిపిఎం కార్యాలయంపై, నాయకులు, కార్యకర్తలు గృహాలపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులు చేయడం దారుణమైన చర్య అని సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రసాద్, రాంబాబు, కొండలు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాషువా పద్యాల పోటీలు

ప్రజాశక్తి-చందర్లపాడు: మండల కేంద్రంలోని 'అలివేలమ్మ తల్లి కళావేదికపై' ఈ నెల 18వ తేదీ సాయంత్రం కెవిపిఎస్ ఆధ్వర్యంలో జాషువా పద్యాల పోటీలను నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి నటరాజు, మండల అధ్యక్షులు సందిపోగు లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా జాషువా ఫౌండేషన్ నందిగాం, ప్రధాన కార్యదర్శి శ్రీ కోట రవీంద్రనాథ్, న్యాయనిర్ణేతలుగా జాషువా కళావేదిక ప్రధాన కార్యదర్శి కస్తాల దుర్గారావు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్ తదితరులు పాల్గొనున్నారు.

సంపూర్ణ పోషణతో ఆరోగ్యం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: అంగన్వాడీల్లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ద్వారా గర్భిణులకు, చిన్నారులకు, బాలింతలకు, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం వల్ల ఎంతో మేలు జరుగుతుందని వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ అన్నారు. రెడ్డిగూడెం మండల శివారు రాఘవపురం ఎస్సీ ఏరియాలో ఉన్న వైయస్సార్ హెల్త్ సెంటర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు చిన్న పిల్లలకు బలవర్ధకమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు సిఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లాది రాణి, ఎంఎల్ హెచ్ పి గుంటక వెంకటరమణ, ఎఎన్ఎం విమలారాణి పాల్గొన్నారు.

ఆర్‌బికెలను సందర్శించిన రాజస్థాన్ బృందం

ప్రజాశక్తి-విజయవాడరూరల్: విజయవాడ రూరల్‌లోని రైతు భరోసా కేంద్రాలను రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకొని సంతప్తి వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో జెడిఎ శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయాధికారి విజయభారతి, రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషనల్ డైరక్టర్ డాక్టర్ మీనా, జెడిఎ సాయిల్, అజయ్ కుమార్, విజయవాడ ఎడిఎబి వెంక టేశ్వర రావు, వ్యవసాయ శాఖ విజయవాడ రూరల్ అధికారి బి.రంగనాథ్‌బాబు పాల్గొన్నారు.



ఆశాలను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మార్చి 21వ తేదీ మచిలీపట్నం డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశలు పాల్గొంటారని తెలియజేస్తూ ఆశా వర్కర్ల యూనియన్ కార్యకర్తలు శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాభాయిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కోశాధికారి కిరణ్మయి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద


గీతాభాయికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆశ ఉద్యోగులు

గర్భిణీ బాలింతర శిశువులకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కషి చేస్తున్నారన్నారు. అధికారులకు అవసరమైన సమాచారాలు ఇవ్వడం అత్యవసర సమయాల్లో ఎప్పటికప్పుడు ప్రజలతో అందుబాటులో ఉండటం జరుగుతోందన్నారు. ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. దానికి ప్రతిఫలం ఆశా వర్కర్లకు ప్రభుత్వం వేతనం ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యాక్సిన్, క్యారేజీలు తీసుకెళ్లిసెంటర్లలో ఇవ్వడం ఆశా వర్కర్ల పని అవుతోందన్నారు. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలనీ, ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, ఆశ వర్కర్ నియమాకాల బాధ్యత శానిటేషన్ కమిటీలకు అప్పగించకుండా ప్రభుత్వమే నియమకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సంబంధం లేని పనులను చేయించరాదని, జిల్లా అంతటా ఒకే నిర్వహణ రిజిస్టర్ అమలు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని, చనిపోయిన ఆశ వర్కర్ల కుటుంబాల్లో అర్హులైన వారికి ఆశా వర్కర్స్ గా నియమించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కార్యకర్తలు ఎం కాసిమ్మ , బి ఎస్ ఎస్ కుమారి, ఎం వెంకటేశ్వరమ్మ , వి నాగమణి, పి విజయలక్ష్మి, వి జయలక్ష్మి, ఉన్నారు.

20న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-గన్నవరం


గన్నవరంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ వంట ఏజెన్సీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కేసరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద వంట కార్మికులు, సిఐటియు నాయకులు పోస్టర్లు విడుదల చేసి ధర్నాలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. మెనూలో అనేక మార్పులు చేస్తూ బడ్జెట్ మాత్రం పెంచడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచడంతోపాటు గౌరవ వేతనం ఇవ్వాలని గ్యాస్, నిత్యావసర వస్తువులు, సరుకులు ప్రభుత్వమే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మక్క, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను ఆన్‌లైన్ చేయాలి : వ్యకాస

ప్రజాశక్తి-చల్లపల్లి

ఆఫ్ లైన్ లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్ లైన్ చేయాలని కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో శుక్రవారం మచిలీపట్నంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు మిల్లర్ల భరోసా రైతు కేంద్రాలుగా మారాయని కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావు ధ్వజమెత్తారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వ మాటలు మోసపూరితంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎండనకా, వాననకా రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పండించిన పంటకు ఆన్‌లైన్


చల్లపల్లిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

చేయకపోవడం దుర్మార్గం చర్యగా పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లను మరికొంతకాలంపాటు పొడిగించాలని డిమాండ్ చేశారు . ఆఫ్ లైన్ లో కొన్న ధాన్యాన్ని వెంటనే ఆఫ్ లైన్ చేయాలని, రైతు వద్ద ఉన్న ప్రతి గింజ కొనుగోలు చేయాలని, ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని రవాణా హమాలి చార్జీలు చెల్లించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, బండి ఆదిశేషు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోలాబత్తుని మోహనరావు, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బండారు కోటేశ్వరరావు, నాయకులు మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

రోగి వైద్యానికి వంశీ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడుకి చెందిన కొమరవల్లి ఆశీర్వాదం (71) వైద్యానికి ఎమ్మెల్యే వంశీ రూ.50 వేల ఆర్థిక సహాయం చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు నగదును రోగి కుటుంబానికి అందజేశారు. వైద్యుల సూచన మేరకు ఎమ్మెల్యే వంశీ పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి వారం రోజుల క్రితం ఆ ఆసుపత్రిలో చేర్పించారు. మధుమేహ వ్యాధి ప్రభావంతో కాలు ఇన్ఫెక్షన్ మరింతగా ప్రబలకుండా, ప్రాణానికి ఎలాంటి హాని లేకుండా కాలు కొంతభాగం తొలగించి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయడంతో ఆశీర్వాదం పూర్తి ఆరోగ్యంతో కొలుకున్నాడు. ఎలాంటి ఖర్చు లేకుండా చికిత్స పొంది ఆశీర్వాదం పూర్తి ఆరోగ్యంతో కోలుకోవడానికి సహకరించిన ఎమ్మెల్యే వంశీకి ఆశీర్వాదంతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రిలో ఖర్చు అయిన రూ.50 వేలు నగదును ఆశీర్వాదం కుటుంబ సభ్యులకు విజయవాడ రూరల్ మండల ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి, జడ్పీటీసీ సభ్యులు కాకర్లమూడి సువర్ణరాజు, ఎనికేపాడు గ్రామ సర్పంచ్ రాచమళ్ళ పూర్ణచంద్రరావు, జెడ్.పి.టీ.సి అన్నవరపు ఎలిజిబెత్ రాణి, ఎం.పీ.టీ.సీ సభ్యులు గంగుల శ్రీనివాసరావు, రాచమల్ల శ్రీనివాసరావు, దూరు రత్నం, ముఖ్య నాయకులు రామిశెట్టి వెంకటేశ్వరరావు, కోనేరు సుబ్బారావు, సమ్మిటి సాంబశివరావు, మోతే సుబ్బారావు, నరసింహ, మెండెం రాంబాబు, వెలగపల్లి ప్రకాష్, కోమరవల్లి ఆనందరావు, సాయల రమేష్, కోమరవల్లి సుదీర్, కాటూరి గంగాధర రావు, తలతోటి మోహనరావు తదితరులు శుక్రవారం అందజేశారు.



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న నాయకులు

అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్

కలెక్టరేట్ (కృష్ణా) : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి దర్యాప్తు దశలో ఉన్న వాటిని సత్వరమే దర్యాప్తు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులకు సూచించారు. జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన ఎస్.సి,ఎస్.టి ఎట్రాసిటి కేసుల పరిష్కార పరిస్థితిపై ఎస్.పి పి. జాషువా, పోలీసు, రెవెన్యూ అధికారులతో కలసి కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో గత నాలుగేళ్లుగా నమోదైన ఎస్.సి, ఎస్.టి ఎట్రాసిటి కేసుల్లో 49 దర్యాప్తు దశలో, 228 పెండింగ్ ట్రయల్ దశలో ఉన్నాయన్నారు. దర్యాప్తు దశలో ఉన్న కేసులు సత్వరమే దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ట్రయల్ కేసుల్లో కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన కేసుల్లో సంబంధి మండల తహశీల్దార్లు ఎలాంటి జాప్యం లేకుండా కుల ధవీకరణ పత్రాలు జారీ చేయలన్నారు. కోర్టు స్టే ఉన్న కేసుల్లో స్టే వెకేషన్ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టులో కేసు నెంబరు కోసం వేచి ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడాలన్నారు. డిస్పోజ్ అయిన కేసుల్లో బాధితులు నూరుశాతం రిలీఫ్ చెల్లించాలన్నారు. అర్హత మేరకు 2022లో 44 కేసుల్లో 44 మంది బాధితులకు 43 లక్షలు, 2023లో ఇప్పటి దాకా 36 కేసుల్లో 33 మంది బాధితులకు రూ.18.47 లక్షల రిలీఫ్ మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పి పి.జాషువా పెండింగ్ కేసుల గురించి వివరించారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమశాఖ డిడి కె.సరస్వతి, డిఎస్పిలు మాసుంబాషా, మహబూబ్ బాషా, సత్యానందం, విజయ్‌పాల్, ఆర్‌డిఒలు ఐ.కిషోర్, పద్మావతి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ముఖేష్‌కు రూ.31.70 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం

గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణ నియామకంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆఖరి సంవత్సరం విద్యార్థి సూర్యదేవర బసవేశ్వర ముఖేష్ రూ.31.70 లక్షల ప్యాకేజీ తో ప్రముఖ ప్రొడక్ట్స్ ఆధారిత బహుళ జాతి కంపెనీ కామ్ వాల్ట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్ తెలిపారు. గతంలో కూడా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బాగం విద్యార్థిని రూ.30 లక్షల ప్యాకేజీ తో అమెజాన్ బహుళ జాతి కంపెనీలో కొలువు పొందటమే కాకుండా కరోనా క్లిష్ట పరిస్థితుల్లో సైతం 2023 విద్యా సంవత్సరంలో తమ కళాశాల విద్యార్థులు ఇప్పటివరకు వివిధ బహుళ జాతి కంపెనీలలో 705 ఆఫర్లు సాధించారని ఆయన తెలిపారు. ప్రాంగణ నియామకాల్లో విజయం సాధించిన ముఖేష్ కృషి, పట్టుదల, విద్యలో శ్రద్ధ కలిగి ఉండటమేనన్నారు. ముఖేష్ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం వినూత్న పద్ధతిలో ఆన్లైన్ విద్యను పరిచయం చేసి తమ సమయాన్ని వథా కానీయకుండా అధ్యాపక బృందం చక్కని ప్రణాళికతో విషయ పరిజ్ఞానాన్ని పెంచిన విధానం, అనంతరం కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ బృంద నిర్విరామ కృషి, తల్లిదండ్రుల ఆశీస్సులతోనే ఇది సాధ్య పడిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ కు, సి ఎస్ ఈ భాగతిపతి డాక్టర్ ఎం బాబురావు, ఇతర అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. చక్కటి ప్యాకేజీతో బహుళ జాతి కంపెనీ కామ్ వాల్ట్‌లో ఎస్బి ముఖేష్ కొలువు తీరడం పట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరు పల్లి, సెక్రెటరీ అండ్ కస్పాండెంట్ వల్లూరిపల్లి సత్యనారాయణరావు, కో సెక్రెటరీ అండ్ కస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం ఆర్ శాస్త్రి, డైరెక్టర్ డాక్టర్ బి.కరుణ్ కుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులకు ధాన్యం డబ్బులు ఎప్పుడిస్తారు? : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు ఆఫ్ లైన్, ఆన్‌లైన్‌కు తేడా తెలుసా? అని టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లాల్లో ధాన్యం కొనకపోతే తనకు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతి రైతూ ఎమ్మెల్యేకు ఫోన్ చేయాలంటే ఇక రైతుల కోసం గ్రామాల్లో ఏర్పాటు చేశామని వైసిపి ప్రభుత్వం చెప్పుకుంటున్నా రైతు భరోసా కేంద్రాలు ఇంకెందుకు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవస్థ విఫలమైందా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, బండే రాఘవ, బచ్చు రఘునాథ్, ఘంటసాల రాజమోహన్రావు, బర్మా శ్రీనివాసరావు, కొల్లూరి ఇమ్మానుయేలు, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధే ధ్యేయంగా కృషిచేస్తున్నారని తాడంకి గ్రామ సర్పంచ్ జంపాల ధనలక్ష్మి అన్నారు. పమిడిముక్కల మండలంలోని తాడంకి శివారులో రూ.5 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. గ్రామీణ రోడ్లను ఆధునీకరించటానికి సిఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, చేయూత, ఆసరా వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా సిఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నిధులు కేటాయించారన్నారు. తాడంకిలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం జరుగుతోందన్నారు. పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగు వెంకటరమణ కుమారి గ్రామాభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల సాంబశివరావు, జంపాల రఘు, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం డబ్బుల్లేవని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా అమలు చేయడంలేదన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కార్మికుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. ఉద్యోగ విరమణ చేసిన మున్సిపల్ కార్మికులకు సకాలంలో బకాయిల చెల్లించకుండా వారిని మనోవేదనకు గురిచేయటం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో విఎంసిలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్, సిఐటియు జిల్లా నాయకులు టి.ప్రవీణ్, నాయకులు సాంబులు, ధనకొండ వెంకటేశ్వరరావు, గార్లపాటి లక్ష్మి, తిరుపతమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం - బోడవాడ

వీరులపాడు మండలం, యన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం: నిల్/2023 **తేది : 15-3-2023**

యన్‌టిఆర్‌జిల్లా, వీరులపాడు మండలం, బోడవాడ గ్రామపంచాయతీ నందు ది.1-4-2023 నుండి 31-3-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 20-3-2023వ తేదీ మధ్యాహ్నం 12.00 గం.లకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరములు	కాలపరిమితి	ధరావత్తు
1	వీధి దీపముల నిర్వహణ -1	01-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.1000/-

గమనిక :- గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు ఇవ్వబడును. టెండర్లను స్వీకరించడానికి లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ కె.నాగేశ్వరరావు,
పంచాయతీ కార్యదర్శి,
బోడవాడ గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం - జమ్మవరం

వీరులపాడు మండలం, యన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం: నిల్/2023 **తేది : 15-3-2023**

యన్‌టిఆర్‌జిల్లా, వీరులపాడు మండలం, జమ్మవరం గ్రామపంచాయతీ నందు ది.1-4-2023 నుండి 31-3-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 20-3-2023వ తేదీ మధ్యాహ్నం 12.00 గం.లకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరములు	కాలపరిమితి	ధరావత్తు
1	వీధి దీపముల నిర్వహణ -1	01-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.1000/-
2.	ట్యాంకు ఆపరేటర్-1	01-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.1000/-

గమనిక :- గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు ఇవ్వబడును. టెండర్లను స్వీకరించడానికి లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ కె.నాగేశ్వరరావు,
పంచాయతీ కార్యదర్శి,
బోడవాడ గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయము-పరిటాల

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 107/2023 **తేది : 16-03-2023**

యన్‌టిఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, పరిటాల గ్రామపంచాయతీ నందు ది.20-03-2023వ తేదీ సోమవారం ఉదయం 11-00 గం. నుండి 1-00 గం.ల వరకు ఈ దిగువ తెలిపిన పనులకు ఏజెన్సీ పద్ధతిపై ది. 1-4-2023 సం॥ నుండి ది.31-3-2024 సం॥ వరకు 1 సం॥ కాలము పనిచేయుటకు పరిటాల పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. టెండరు నందు పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ధరావత్తు సొమ్ము ముందుగా చెల్లించి సదరు రశీదును జతపర్చి టెండరు దాఖలు చేయవలెను. రాబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. టెండరు షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయము పనివేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పనివివరము	కావలసినవారు	చెల్లించవలసిన ధరావత్తు
1.	పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహించుట	35 మంది (ముప్పది ఐదు)	రూ.5,000/- (అక్షరాల ఐదువేల రూపాయలు మాత్రమే)
2.	మంచినీటి సరఫరా పనులు నిర్వహించుట	4 మంది (నాలుగు)	
3.	వీధి విద్యుత్ దీపముల రిపేరు పనులు	4 మంది (నాలుగు)	
4.	ట్రాక్టరు డ్రైవరు	3 (ముగ్గురు)	

టెండరుతేది : 20-03-2023 సోమవారం ఉదయం 11 గం.ల నుండి 1-00 గం.ల వరకు.

పంచాయతీ కార్యదర్శి నోటు : 1) గతంలో పంచాయతీలో పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.

సం॥ ××××
పంచాయతీ కార్యదర్శి,
పరిటాల గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం-కట్టవానిచెరువు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:1/2023 **తేదీ: 17.03.2023**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, కట్టవానిచెరువు గ్రామపంచాయతీ నందు ది.01-04-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా పనులను నిర్వహించుటకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తులను సప్లయి చేయుటకుగాను ది. 23-3-2023వ తేదీ మంగళవారం ఉదయం 11.00 గం.ల నుండి 1.00 గం.ల వరకు గ్రామలంచాయతీ కార్యదర్శి వారిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు డిపాజిట్లు చెల్లించిన వారి వద్ద నుండి స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షరతులను మరియు ఇతర వివరములకు యీ కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రం
1.	గ్రామపంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు ఒక వ్యక్తి (స్వీపర్ కమ్ అటెండర్ సప్లయి చేయుట)	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు మాత్రం	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/-
3.	వీధి దీపముల నిర్వహణ నిమిత్తం ఎలక్ట్రీషియన్‌గా వ్యక్తి సేవలు మాత్రం	1.4.2023 నుండి 1.3.2024 వరకు	రూ.1000/-

నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ ఆమోదం పొందిన తదుపరి శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరు (పంచాయతీ విభాగం) మచిలీపట్నం వారి ఉత్తర్వులు ఇచ్చిన పిదప గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి కాంట్రాక్టు సిబ్బంది (టెండరుదారునకు) ఎపెఫ్.ఎం.ఎస్. ద్వారా చెల్లించబడును. టెండర్లు వాయిదా వేయుట, రద్దుపరచుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. మిగిలిన విషయములు, షరతులు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవలెను.

గమనిక : 1) పైన ఉదహరించిన టెం7రుల తాలూకు దాఖలు చేయువారు సదరు టెండరు ధరావత్తు నగదు రూపములో చెల్లించి రశీదులు పొంది సదరు రశీదును టెండరు షెడ్యూలునకు జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ఈ విషయములో ఎటువంటి మార్పు వుండదని గమనించగలరు.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చెల్లించబడును.

పంచాయతీ కార్యదర్శి (ఇన్‌ఛార్జి)
కట్టవానిచెరువు గ్రామపంచాయతీ.

'చలో అసెంబ్లీ'ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 1ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే 'చలో అసెంబ్లీ'ని జయప్రదం చేయాలని ఎఐవైఎఫ్ రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు అధ్యక్షతన జరిగిన రౌండ్‌బేబుల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యలపై పోరాటానికి అవకాశం లేకుండా చేస్తోందని విమర్శించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఈకార్యక్రమంలో ఎపి మహిళా సమాఖ్య కార్యదర్శి పి దుర్గాభవాని, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. నెం. 415/2022 ఓ.యస్.నెం.95/2017

బిట్వీన్:

సనకా ఆదిశేషు అండ్ వగైరాలు ..పిటీషనర్స్/వాదులు

అండ్

బావిరెడ్డి లక్ష్మీ వెంకట పద్మావతి అండ్ 3 అదర్స్
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు

రెస్పాండెంట్ నెం.3 : బావిరెడ్డి మాణిక్యాలరావు, తండ్రి : శ్రీనివాసరావు, నంగేగడ్డ గ్రామం, నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

రెస్పాండెంట్ నెం 4 : బావిరెడ్డి రాధాకృష్ణ, తండ్రి: శ్రీనివాసరావు, నంగేగడ్డ గ్రామం, నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు గల దావాలో వాది ఐ.ఎ. 415/2022 అను పిటీషను రెస్పాండెంట్స్‌పై దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 3 మరియు 4వ రెస్పాండెంట్స్‌లకు నోటీసు నిమిత్తం ది. 21-03-2023న వాయిదా అయివున్నది. కావున సదరు 3,4 రెస్పాండెంట్స్ అయిన మీరు ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా లేక లాయరుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదాతేది: 21-03-2023

ఇట్లు
వంగ్వాల రవీంద్ర,
పిటీషనరు తరఫు న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ : 94415 19758, 94415 19758

మహారాజశ్రీ మచిలీపట్నం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S.No.47/2022

Between:

కాగిత సాంబశివ ... అప్పీలుదారుడు

మరియు

ముంజులూరి సీమా ...ప్రతివాది
S/o.షేక్ మస్తాన్, డోర్ నెం.14/176-12/3,
పంబలగూడెం, బైపాస్ రోడ్డు, మచిలీపట్నం,
కృష్ణాజిల్లా.

పై అప్పీలు లోని ప్రతివాది కి నోటీసు నిమిత్తం ది.03-04-2023న వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10-30ని॥లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గానీ లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:03-04-2023

మచిలీపట్నం
ది.16-03-2023

వై.ఎన్.వి.రమణ
డా॥ యమ్.సత్యనారాయణ
వాది తరపున న్యాయవాదులు.

గ్రామ పంచాయతీ కార్యాలయం-పురిటిపాడు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:1/2023 **తేదీ: 17.03.2023**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, పురిటిపాడు గ్రామపంచాయతీ నందు ది.01-04-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా పనులను నిర్వహించుటకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తులను సప్లయి చేయుటకుగాను ది. 21-3-2023వ తేదీ మంగళవారం ఉదయం 11.00 గం.ల నుండి 1.00 గం.ల వరకు గ్రామలంచాయతీ కార్యదర్శి వారిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు డిపాజిట్లు చెల్లించిన వారి వద్ద నుండి స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షరతులను మరియు ఇతర వివరములకు యీ కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రం
1.	గ్రామపంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు ఒక వ్యక్తి (స్వీపర్ కమ్ అటెండర్ సప్లయి చేయుట)	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు మాత్రం	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/-
3.	వీధి దీపముల నిర్వహణ నిమిత్తం ఎలక్ట్రీషియన్‌గా వ్యక్తి సేవలు మాత్రం	1.4.2023 నుండి 1.3.2024 వరకు	రూ.1000/-

నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ ఆమోదం పొందిన తదుపరి శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరు (పంచాయతీ విభాగం) మచిలీపట్నం వారి ఉత్తర్వులు ఇచ్చిన పిదప గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి కాంట్రాక్టు సిబ్బంది (టెండరుదారునకు) ఎపెఫ్.ఎం.ఎస్. ద్వారా చెల్లించబడును. టెండర్లు వాయిదా వేయుట, రద్దుపరచుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. మిగిలిన విషయములు, షరతులు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవలెను.

గమనిక : 1) పైన ఉదహరించిన టెం7రుల తాలూకు దాఖలు చేయువారు సదరు టెండరు ధరావత్తు నగదు రూపములో చెల్లించి రశీదులు పొంది సదరు రశీదును టెండరు షెడ్యూలునకు జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ఈ విషయములో ఎటువంటి మార్పు వుండదని గమనించగలరు.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చెల్లించబడును.

పంచాయతీ కార్యదర్శి (ఇన్‌ఛార్జి)
పురిటిపాడు గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం-ఉలవలపూడి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:1/2023 **తేదీ: 17.03.2023**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, ఉలవలపూడి గ్రామపంచాయతీ నందు ది.01-04-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా పనులను నిర్వహించుటకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తులను సప్లయి చేయుటకుగాను ది. 23-3-2023వ తేదీ మంగళవారం ఉదయం 11.00 గం.ల నుండి 1.00 గం.ల వరకు గ్రామలంచాయతీ కార్యదర్శి వారిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు డిపాజిట్లు చెల్లించిన వారి వద్ద నుండి స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షరతులను మరియు ఇతర వివరములకు యీ కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రం
1.	గ్రామపంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు ఒక వ్యక్తి (స్వీపర్ కమ్ అటెండర్ సప్లయి చేయుట)	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు మాత్రం	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/-
3.	వీధి దీపముల నిర్వహణ నిమిత్తం ఎలక్ట్రీషియన్‌గా వ్యక్తి సేవలు మాత్రం	1.4.2023 నుండి 1.3.2024 వరకు	రూ.1000/-

నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ ఆమోదం పొందిన తదుపరి శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరు (పంచాయతీ విభాగం) మచిలీపట్నం వారి ఉత్తర్వులు ఇచ్చిన పిదప గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి కాంట్రాక్టు సిబ్బంది (టెండరుదారునకు) ఎపెఫ్.ఎం.ఎస్. ద్వారా చెల్లించబడును. టెండర్లు వాయిదా వేయుట, రద్దుపరచుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. మిగిలిన విషయములు, షరతులు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవలెను.

గమనిక : 1) పైన ఉదహరించిన టెం7రుల తాలూకు దాఖలు చేయువారు సదరు టెండరు ధరావత్తు నగదు రూపములో చెల్లించి రశీదులు పొంది సదరు రశీదును టెండరు షెడ్యూలునకు జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ఈ విషయములో ఎటువంటి మార్పు వుండదని గమనించగలరు.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చెల్లించబడును.

పంచాయతీ కార్యదర్శి (ఇన్‌ఛార్జి)
ఉలవలపూడి గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం-చినగొన్నూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:1/2023 **తేదీ: 17.03.2023**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, చినగొన్నూరు గ్రామపంచాయతీ నందు ది.01-04-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా పనులను నిర్వహించుటకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తులను సప్లయి చేయుటకుగాను ది. 23-3-2023వ తేదీ మంగళవారం ఉదయం 11.00 గం.ల నుండి 1.00 గం.ల వరకు గ్రామలంచాయతీ కార్యదర్శి వారిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు డిపాజిట్లు చెల్లించిన వారి వద్ద నుండి స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షరతులను మరియు ఇతర వివరములకు యీ కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రం
1.	గ్రామపంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు ఒక వ్యక్తి (స్వీపర్ కమ్ అటెండర్ సప్లయి చేయుట)	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు మాత్రం	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.1000/-
3.	వీధి దీపముల నిర్వహణ నిమిత్తం ఎలక్ట్రీషియన్‌గా వ్యక్తి సేవలు మాత్రం	1.4.2023 నుండి 1.3.2024 వరకు	రూ.1000/-

నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ ఆమోదం పొందిన తదుపరి శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరు (పంచాయతీ విభాగం) మచిలీపట్నం వారి ఉత్తర్వులు ఇచ్చిన పిదప గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి కాంట్రాక్టు సిబ్బంది (టెండరుదారునకు) ఎపెఫ్.ఎం.ఎస్. ద్వారా చెల్లించబడును. టెండర్లు వాయిదా వేయుట, రద్దుపరచుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. మిగిలిన విషయములు, షరతులు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవలెను.

గమనిక : 1) పైన ఉదహరించిన టెం7రుల తాలూకు దాఖలు చేయువారు సదరు టెండరు ధరావత్తు నగదు రూపములో చెల్లించి రశీదులు పొంది సదరు రశీదును టెండరు షెడ్యూలునకు జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ఈ విషయములో ఎటువంటి మార్పు వుండదని గమనించగలరు.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చెల్లించబడును.

పంచాయతీ కార్యదర్శి (ఇన్‌ఛార్జి)
చినగొన్నూరు గ్రామపంచాయతీ.

బుద్ధప్రసాద్ దంపతులకు శుభాకాంక్షలు

అవనిగడ్డ: మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విజయలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి బుద్ధ ప్రసాద్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి



కేకు కట్‌చేస్తున్న నాయకులు

నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, మెగావత్ గోపి, బర్మా శ్రీనివాసరావు, కొల్లూరి వాసు, బచ్చు రఘునాథ్, అంకినీడు ు పాల్గొన్నారు.

ORDER 21 RULE 64 CPC NOTICE
IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, GUDIWADA
EP 11/201 IN OS 134/2006

Between :
Garlapati Chandravathi W/o Krishna Murthy, Hindu, aged about 52 years, Properties resident of D.No. 4/168, Gudivada, Gudivada Mandal, Krishna District ... DHR
And
JDR1 : Punnani Tatabbai (Died)
JDR2 : Punnani Papamma W/o Tatabbai, Hindu, age 70 years, House Wife, D.No. 11/323-24, Gudivada Post, Krishna District.
JDR3 : Punnani Lakshmana Rao, S/o Tatabbai, Hindu aged 55 years, Privat Employee, D.No. 11/323-24, Gudivada Post, Krishna District.
JDR 4 : Punnani Satyanarayana, S/o Tatabbai, Hindu, aged 52 years, Properties. D.No. 11/323-24, Gudivada Post, Krishna District.
(2 to 4 JDRs / 2 to 4 Respondents are added as per in IA 483/2008 Dated : 12-9-2008)
JDR 5: Jammu Srinivasa Rao, S/o Late Durga Rao, Hindu, age 45 years, Coolie and Properties, age 45 years, D.No. 13/414, Patimeeda, Gudivada post, Gudivada (Auction Perchased EP 99/2011 in OS 68/2009 on file of Prl. Senior Civil Judge, Gudiwada) ,..... JDRs

యీ నెంబరు EP లో 3 & 4 JDRs కు Order 21 Rule 64 CPC Notice నిమిత్తం ది. 24-3-2023వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు 3 & 4 JDRs పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయటమైనది.
వాయిదాతేది: 24-3-2023
గుడివాడ.
తేదిం16-3-2023

గౌరి రాంబాబు,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది.
సెల్ :9440883907



మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

నాణ్యమైన విద్యనందించటమే ప్రభుత్వ లక్ష్యం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-చల్లపల్లి

విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధనతో పాటు నాణ్యమైన విద్యా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్న నిమ్మగడ్డ ప్రాథమిక పాఠశాల టీచర్లు నియోజకవర్గంలో తమ ప్రత్యేకత చాటుకుంటున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు. చల్లపల్లి మండలం నిమ్మగడ్డ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడిలు లేకుండా, సమాజంలో ఆటుపోట్లను ఎదుర్కొనే విధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాఠశాల వార్షికోత్సవ ఖర్చుల నిమిత్తం తన వంతు వ్యక్తిగతంగా ఎమ్మెల్యే రూ.5000 పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. అభిమానులు తన కార్యాలయానికి అందజేసిన నోటు పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. 5వ తరగతి చిన్నారి పల్లికొండ కీర్తన ఆంగ్లంలో ప్రసంగం ఇవ్వటంతో అభినందించారు. చదువు, ఆటపాటల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. టీచర్లను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. హెచ్ఎం కేవీఎస్ వివిఎన్ లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కె.రాజకుమార్, విశ్రాంత ఎంఇఒ వి.మురళీకృష్ణ, సిఐ బి.రవికుమార్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు,సర్పంచ్ ఎం.రమ్య, గ్రామ ప్రముఖులు చిన్నం కోటేశ్వరరావు, అమరవాణి, సిఆర్‌పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యం పరిశీలన

ప్రజాశక్తి - మొవ్వ

'టీచింగ్ అట్ రైట్ లెవెల్'లో భాగంగా విద్యార్థుల చదువులో శక్తిసామర్థ్యాలను ప్రథమ్(ముంబై) ఎన్జీవో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అమరోజు రామకృష్ణ పరిశీలించారు.



పిల్లలతో మాట్లాడుతున్న రామకృష్ణ

మొవ్వ మండలంలోని డిఎంఆఫ్ కూచిపూడి ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల, పెదపూడి యూపీ పాఠశాలలో శుక్రవారం 3,4,5 తరగతుల విద్యార్థులో గల సామర్థ్యాలను పరిశీలించి దీనిపై ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ సూచనలను అనుసరించి గతేడాది నవంబర్ నెలలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా శుక్రవారం రెండోసారి నిర్వహించారు. అప్పటికి ఇప్పటికీ విద్యార్థులు చదవటంలో , రాయటంలో కొంతమేర మెరుగుపడ్డారని ఆయన వెల్లడించారు. తెలుగు, లెక్కలలో ఆయా తరగతులలో విద్యార్థులను పరీక్షించి మెరుగైన విద్యార్థులను గ్రూప్-1గా, చదువులో వెనకబడిన వారిని గ్రూప్-2గా విభజించి వీరిపై మరింత దష్టి పెట్టేందుకు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. డి ఎంఆఫ్ కూచిపూడి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నంబూరి నాగరాజు, సహ ఉపాధ్యాయిని దిల్షాద్ బేగం, సిఆర్పి తాతా సమర్పణ రావు పాల్గొన్నారు. పెదపూడి యూపీ స్కూల్లో హెచ్ఎం జి ఉషారాణి పర్యవేక్షణలో జిల్లా కోఆర్డినేటర్ రామకష్ణ ఆయా విద్యార్థులను పరీక్షించారు.

అవనిగడ్డ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైనట్లుగా ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి ఈశ్వరరావు



బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారిగా కొండవీటి ఈశ్వరరావు వ్యవహరించారు. అసోసియేషన్ అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది రఘురాం ప్రసాద్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తిమ్మన సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా రాయపూడి వేణుగోపాలరావు, కార్యదర్శిగా మేంగు నాగార్జునరావు, లైబ్రరీ కార్యదర్శిగా కర్ర సుధాకర్, ట్రెజరర్‌గా బండి రఘుకుమార్, కార్యవర్గ సభ్యులుగా పి.హనుమాన్ రామకృష్ణ, తోట వీరబాబు, తాడేపల్లి రంగనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఈశ్వరరావు చెప్పారు. వీరి పదవీ కాలం ఏడాదిపాటు ఉంటుందని తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం- కంకిపాడు

వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:310/2022 **తేదీ: 17.03.2023**

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామపంచాయతీ నందు ఈ దిగువ తెలియజేసిన షెడ్యూలు దాఖలా ది. 21-03-2023వ తేదీన బహిరంగ వేలం పాటలు జరుపబడును. సదరు వేలం పాటలలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు. సాల్వెన్సీ ధృవపత్రము లేదా షెడ్యూలు దాఖలా ధరావత్తు చెల్లించి పాటలలో పాల్గొనవలెను. ఎందుకారణము చేతనైనను పాటను వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు. అట్టి వాయిదా వేయబడిన, రద్దు పరచబడిన వివరములు బహిరంగ ప్రకటన ద్వారా తెలియపరచబడును. గ్రామపంచాయతీకి ఏ విధమైన బకాయి ఉన్నవారు అయినను పాటలలో పాల్గొనుటకు అనర్హులు. పాట షరతులు గ్రామపంచాయతీ కార్యాలయము పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పాటవివరము	పాట ధరావత్తు	పాట సమయము
1.	శ్రీ లక్ష్మీ కూరగాయల మార్కెట్టు స్థలము నందు పార్కింగ్ రుసుము వేలం పాటలు (1-4-2023 నుండి 31-3-2024 వరకు)	రూ.20,000/-	ఉదయం 10-00 గం.లకు
2.	పులి రామారావు కూరగాయల మార్కెట్ నందు షాపుల అద్దెలు వేలం పాటలు (1-4-2023 నుండి 31-3-2024 వరకు)	రూ.20,000/-	ఉదయం 11-00గం.లకు
3.	రోజువారీ ఆశీలు పాటలు (1-4-2023 నుండి 31-3-2024 వరకు)	రూ.20,000/-	మధ్యాహ్నం 12-00 గం.లకు
4.	పాత వార్తాపత్రికలు మరియు పాత ఇనుప సామాగ్రి వేలం పాటలు	రూ.2,000/-	మధ్యాహ్నం 2-00 గం.లకు

సం॥ ఓ.రామకృష్ణ,
పంచాయతీ కార్యదర్శి,
కంకిపాడు గ్రామపంచాయతీ.

కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి - గుడివాడ

స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా గా గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో కేంద్ర బృంద సభ్యులు కడియాల కుమార్ స్థానిక అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించారు.



ఘన వ్యర్థ పధార్థాల కేంద్రం నిర్వహణ తీరు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, మురుగునీటి పారుదల విధానం, త్రాగునీటి వసతులు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. సర్పంచ్ వెలగలేటి రమ్య , పంచాయతీ కార్యదర్శి పాగోలు పూర్ణచంద్ర రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుదలకు సహకరించాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన చేయకూడదని ఎన్‌జిఒ టీం సభ్యులు కె.వెంకటేష్, తారక్ అన్నారు. మండలంలోని జెమీదెంటకుర్రు, చిన పారుపూడి



మాట్లాడుతున్న కె.వెంకటేష్

గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సభల్లో వారు మాట్లాడారు. గ్రామంలోని చెత్త నుండి సంపద కేంద్రంలో, ప్రాథమిక పాఠశాలలో, అంగనవాడీ కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాలల్లోని మరుగుదొడ్లను పరిశీలించి తగు సూచనలు, సలహాలు పంచాయతీ సిబ్బందికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్ కె.నాగేశ్వరమ్మ, గ్రామ సర్పంచ్ పునుకొల్లు శివరాం ప్రసాద్, ఇఒపిఆర్‌డి ఎం.నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి కుండలకు వితరణ

ప్రజాశక్తి-గన్నవరం

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేసవికాలపు ఊరటనిచ్చే నిమిత్తమై చల్లటి నీటిని త్రాగేందుకై కుండల కొనుగోలుకు గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిప్పాడ చంద్రశేఖర్ రూ.2000 వితరణగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని నిమ్మగడ్డ రవీంద్ర భవానికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా వాకర్స్ అసోసియేషన్ పూర్వపు డెప్యూటీ గవర్నర్ డి.విక్టర్‌బాబు,కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, వాకర్స్ సభ్యులు మనోజ్, నాగేంద్ర వ్యాయామ ఉపాధ్యాయులు ధనాల నాగరాజు పాల్గొన్నారు.



విరాళాన్ని అందజేస్తున్న చిప్పాడ చంద్రశేఖర్



జాతీయస్థాయి పోటీలకు సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్లు పయనం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: జాతీయస్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్ పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీ నుండి ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న రాష్ట్ర సీనియర్ జట్ల శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఈ నెల 19 నుండి 23వ తేదీ వరకు జరుగనున్న 19వ జాతీయస్థాయి సినీయర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌కు ఆంధ్రప్రదేశ్ సీనియర్ పురుషుల, మహిళల జట్లు పయనమయ్యాయని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్ జట్ల సభ్యులకు క్రీడా దుస్తులను అందజేశారు. జట్ల సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబ్దుల్ కరీమ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ దారం నవీన్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు డి.సత్యనారాయణ, శాప్ కోచ్ లు వై.శివ రామకష్ణ, పి.ఇస్సాక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మసీదులకు గంజి రవ్వ విరాళం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కుమార్తె సాయి అశ్విత శుక్రవారం నియోజకవర్గంలో పలు మసీదులకు గంజి తయారీకి వాడే రవ్వను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింలు



ఉపవాస విరమణ సమయంలో తాగే గంజి తయారీకి వాడే రవ్వను ఒక్కో మసీదుకు వంద కిలోలు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెలంపల్లి రాఘవ నర్సింహరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ వాజీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సొరంగ మార్గం వద్ద చెట్లు తొలగింపు

ప్రజాశక్తి-వన్‌టౌన్: సొరంగం కొండపైన ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగిస్తున్నట్లు 44, 45 డివిజన్ల కార్పొరేటర్లు



మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య తెలిపారు. శుక్రవారం సొరంగం కొండ ప్రాంతంలో చెట్లు తొలగింపు కార్యక్రమాన్ని కార్పొరేషన్ సిబ్బంది ప్రారంభించారు. శుక్ర, శని, ఆదివారాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రమాదకరమైన చెట్లను తొలగించడం జరుగుతుందన్నారు. చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు పరిశీలించారు.

రీ సర్వేపై వర్క్‌షాప్

ప్రజాశక్తి మైలవరం: భూముల రీ సర్వే సంబంధించి స్థానిక నూజివీడు రోడ్డులోని సిఎంఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం విజయవాడ డివిజన్లో గల రెవెన్యూ అధికారులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ రీ సర్వేకి సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించాలన్నారు. త్వరితగతన రీ సర్వే చేయాలని సూచించారు.

లేపాక్షి గాంధీ శిల్ప బజార్ ప్రారంభం



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

వినియోగదారులకు తక్కువ ధరలకే హస్త కళా ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు లేపాక్షి గాంధీ శిల్ప బజార్‌ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య ముఖ్య కార్యదర్శి కె.సునీత తెలిపారు. ఎపి హస్త కళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సిద్దార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి లేపాక్షి గాంధీ శిల్ప బజార్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రలకు చెందిన హస్త కళాకారులు వారి కళా నైపుణ్యంతో రూపొందించిన హస్త కళ ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకువచ్చి సుమారు వందకు పైగా స్టాల్స్ ద్వారా ప్రదర్శన అమ్మకాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. హస్త కళాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ హ్యాండీ క్రాఫ్స్ డెవలప్‌మెంట్ కమిషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.అపర్ణలక్ష్మి మట్లాడుతూ దేశంలోని కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, రాజస్థాన్, మహారాష్ట్ర, బిహార్, ఒరిస్సా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, గుజిరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో పేరుగాంచిన హస్త కళా ఉత్పత్తులను ప్రదర్శనలో ఏర్పాటు చేసి అమ్మకాలు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. లేపాక్షి ఒఎస్‌డి లక్ష్మినాధ్ మట్లాడుతూ లేపాక్షి చైర్ పరస్సన్ బి.విజయలక్ష్మి, మేనేజింగ్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యం.విశ్వల పర్యవేక్షణలో ఈ నెల 26వ తేది వరకు ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 11 నుండి రాత్రి 9 గంటల వరకు సెలవు రోజులలో కూడా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మేనేజర్ యం సురేష్, డిసిహెచ్ హెచ్‌పివో సువర్చల, ఎగ్జిబిషన్ ఇన్‌ఛార్జి మేనేజర్ బి.శైలజ, మార్కెటింగ్ మేనేజర్ శ్రీధరా చార్యులు, లేపాక్షి అధికారులు టి.రాజశేఖర్, చంద్రశేకర్, బివి రాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. స్థానిక 56వ డివిజన్‌లో పారిశుధ్య పరిస్థితిని శుక్రవారం కమిషనర్ పరిశీలించారు. పాత రాజరాజేస్వరిపేట రోడ్డు పక్కన ఉన్న షాపుల యజమానులకి రోడ్డు మీద చెత్త చెదారం పడవేయడం గమనించి షాపుకి వంద రూపాయలు చొప్పున జరిమానాను కమిషనర్ విధించారు. వంద శాతం నివాసాల నుండి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు. సైడ్ డ్రెయిన్లలో మురుగునీటి పారుదలకు అవరోధంగా ఉన్న చెత్త



మరియు వ్యర్ధములను తొలగించి డ్రెయిన్ల ద్వారా మురుగునీటి పారుదల సక్రమముగా జరిగేలా చూడాలని అన్నారు. వాటర్ పైప్ లైన్ లీకేజిలు లేకుండా చూడాలన్నారు.

'బడ్జెట్లో దళితులకు మొండిచేయి'

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం దళితులకు మొండిచేయి చూపెట్టిందని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టిలకు జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. ఫలితంగా దళిత ఆదివాసీలు 7,775 కోట్లు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. నవరత్నాలకు ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ నిధులను మళ్లించారే తప్ప, ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక పథకాలకు బడ్జెట్లో కేటాయింపులు చేయకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.సిహెచ్.బంగారు రాజు, రెల్లికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సీరంసెట్టి నాగేంద్ర, డొమెస్టిక్ వర్కర్స్ శ్రామిక మహిళా కోఆర్డినేటర్ కోలా రాణి, హౌసింగ్ రైట్స్ నెట్ వర్క్ కోఆర్డినేటర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న బొత్స

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబ సభ్యులు, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సి.హెచ్.విజయ్ ప్రతాప్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, కేసరి నాగమణి వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.



అందుబాటలో ఒప్పో ఎఫ్2

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ పరికరాల బ్రాండ్ ఒప్పో ఫైండ్ ఎఫ్ 2 ఫ్లిప్ స్మార్ట్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఒప్పొ మార్కెటింగ్ ఆఫీసర్ దమయంత్ సింగ్ ఖనోరియా ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 17వ తేదీ అర్ధరాత్రి నుండి అన్ని రిటైల్ అవుట్‌లెట్లలో లభ్యమవుతుందని వినియోదగదారులు ముందుగా కూడా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. కవర్ స్క్రీన్‌తో పాటు, ఇన్విజబుల్ క్రీజ్, శక్తివంతమైన కెమేరాలు, అత్యుత్తమ శ్రేణి బ్యాటరీ లైఫ్‌ను కలిగి ఉంటుందన్నారు. ఈఫ్లిప్ స్మార్ట్ ఫోన్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే విధంగా ఉంటుందని తెలిపారు.

సహస్ర చండీయాగానికి ఆహ్వానం

ప్రజాశక్తి-వన్‌టౌన్

శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతి శ్రీ కరుమారి దాసు ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 27 నుండి మే నెల 3 తేదీ వరకు సహస్ర చండీయాగపూర్వక మహా కుంభాభిషేక మహోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనాలని జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, వైసిపి నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్‌లకు శుక్రవారం ఉత్సవ కమిటీ ఆహ్వాన పత్రికలను అందజేసింది. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకట రమణ, నగరాల శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయం పాలకవర్గ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇలో అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, ఐసీసీ సహేలి గర్ల్స్ క్లబ్, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ్వల రాష్ట్ర సమన్వయకర్త వై.చంద్రయ్య మాట్లాడుతూ అక్రమ రవాణా లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా 26 సంవత్సరాలుగా డాక్టర్.సునీతకృష్ణన్ 26,500 మంది మహిళలను కాపాడి పునరావాసం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కె.పుష్పలత, ఐసిసి ఇన్చార్జింగ్ ప్రిసైడింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.శోభారాణి, రాణి రుద్రమ, జి.తబిత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొండపల్లి కమిటీ ఆధ్వర్యంలో కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులకు రెండు జతల బట్టలు, కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు, లైఫ్ జాకెట్స్ ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న రెండు నెలల జీతాలు, ఏరియర్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దేవుళ్ల అప్పారావు, సూరిబాబు, రమణ, సింహాచలం, నాగేశ్వరరావు, మణికంఠ, అప్పల నరసమ్మ, మాణిక్యం, సూరి, లక్ష్మి, రమణమ్మ,నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు శుక్రవారం ధర్నా చేశారు. మున్సిపల్ అధికారి ప్రసాద్‌కి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ కార్డులు, రిస్క్ అలవెన్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలికేటి నరేష్, పుట్ట మాణిక్యం, మాడుగుల నాగరాజు, ఖమ్మంపాటి రూతమ్మ, బేబీ, పిచ్చయ్య, నతానేలు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో...



నందిగామలో...